# క్షమించని మనసు

-పురిజాల సుధాకర్

నేను సౌజన్యని పెళ్ళి చేసుకోను'' స్థిరంగా అన్నాడు మధు.

"ఆ...!" ఆశ్చర్యపోయాడు వాసు.

"నా భార్యకే అంకితం అనే తత్వం నాది. ఆమె కూడా శీలానికి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఆ కాలేజీలో చేరాక సౌజన్యని జాగ్రత్తగా గమనించాను. ఆమెని ప్రేమించాను. ఆమె కూడా నన్ను ప్రేమించింది. నా పేరెంట్స్‌కీ విషయం చెపుదామని స్వంతం ఊరు వెళ్ళాను. ముహూర్తం నిశ్చయించారు.



ఆ విషయం చెపుదామని సౌజన్య ఇంటికి వెళ్ళాను. ఆమె ఇంట్లోంచి బయటకు రాలేదు. తర్వాత కాలేజ్‌కూ రాలేదు. ఆ తర్వాత నువ్వు విషయం వివరంగా చెప్పావు. ఆమె శీలం కోల్పోయింది. ఎలా కోల్పోయిందీ అన్నది ప్రశ్న కాదు. నన్ను క్షమించమని సౌజన్యకి చెప్పరా'' వాసు చేతులు పట్టుకొని అన్నాడు.

సూర్యుడు డ్యూటీ ముగించుకున్నాడు.

* * * *

''నన్ను చూసి జాలి పడి, చెడిపోయినదాన్ని చేరదీసాను అనే ఊహతో అయితే నన్ను పెళ్ళి చేసుకోవద్దు — యదార్థంగా రేప్ నుండి కాపాడిన మీకు నా పై జాలి సహజమే — కానీ, ఇట్ ఈజ్ ఎన్ ఆక్సిడెంట్ — మీరా సమయంలో కాపడక పోతే నా ప్రాణాలే పోను. నేను మధుని మరచిపోలేను. ఈ ప్రాంతాలు నాలో జ్ఞాపకాలని రేపుతాయి. అంచేత మీరు ట్రాన్స్‌ఫర్ చేయించు కోండి'' అంది సౌజన్య.

''నిజమే గత స్మృతులు ముళ్ళులా గుచ్చుకో వచ్చు. నేను ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటాను'' స్థిరంగా అన్నాడు వాసు.

''మిమ్మల్ని భర్తగా పొందిడం నా అదృష్టం'' ఆమె చిన్న పిల్లలా ఇంట్లోకి పరుగెత్తింది.

* * * *

దండలతో ప్రత్యక్షమయిన ఆదంపతులని చూసి షాక్ అయ్యాడు మధు— అతను ఊహించని పెద్ద మలుపు వాళ్ళ ఆగమనం.

''ఈమె బతుకు నిలబెట్టడానికి ఇంతకన్నా మరో ఆలోచనరాలేదు నాకు'' వాసు అన్నాడు.

మధు వాసుని ఆదర పూర్వకంగా చూసాడు.

సౌజన్యా— నీ తప్పు లేదని తెలిసి కూడా, ఎందుకు క్షమించ లేపోయానో, నాకే నా మీద నాకే 'అసహ్యం' వేస్తోంది. నన్ను మరచిపో— వాసూకి ఆస్థానాన్ని ప్రసాదించు — మీరిద్దరూ సుఖంగా నూరేళ్ళుండండి'' ఆనందంగా అన్నాడు మధు.

''నాకు ట్రాన్స్‌ఫర్ అయింది. నా మీద కోపం లేదంటే గోదావరికి వెళ్తున్నాం — మాకు నీవే వీడ్కోలు ఇవ్వు'' అన్నాడు వాసు.

''అలాగే'' ఒప్పుకున్నాడు మధు.

కారులో వాళ్ళతో పాటు స్టేషన్‌కి వెళ్ళాడు

*